ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 11.11.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూఢిల్లీలో 2026- స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను ప్రదానం చేస్తారు.

2. ఈ ఏడాది భారత్ ఒక ట్రిలియన్ డాలర్ల ఎగుమతులను సాధించే లక్ష్యాన్ని కలిగి ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ చెప్పారు.

3. భారత్, ఫ్రాన్స్ దేశాలు - సాంకేతికత, సైబర్ భద్రత, పారిశ్రామిక భాగస్వామ్యాలలో సహకారాన్ని మరింత మెరుగుపరచుకోవడంపై పారిస్ లో చర్చలు జరిపాయి.

4. తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, అండమాన్ నికోబార్ దీవులలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

PREZ-SURVEKSHAN AWARDS

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూఢిల్లీలో జరిగే ఒక కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు 2026లను ప్రదానం చేస్తారు. ఈ పురస్కారాల ద్వారా దేశంలోని అత్యంత పరిశుభ్రమైన నగరాలను గుర్తిస్తూ, స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ కు ప్రతీకగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్, ఆ శాఖ సహాయ మంత్రి తోఖన్ సాహు కూడా పాల్గొంటారు.

స్వచ్ఛతా కీ నయీ పెహెల్- బధాయేన్ హాత్, కరేన్ సఫాయ్ సాత్' అనే ఇతివృత్తంతో స్వచ్ఛ సర్వేక్షణ్ 10వ ఎడిషన్ విజయవంతంగా పూర్తయినట్లు గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల

మంత్రిత్వ శాఖ తెలిపింది. 2016లో కేవలం 73 పట్టణ స్థానిక సంస్థలతో ప్రారంభమైన స్వచ్ఛ సర్వేక్షణ్, తాజా ఎడిషన్ నాటికి నాలుగు వేలకు పైగా నగరాలకు విస్తరించిందని పేర్కొంది. పౌరుల అభిప్రాయాలకు మరింత ప్రాధాన్యత ఇవ్వడం, పట్టణ నదీ తీరాల పరిధిని విస్తరించడం, బహిరంగ మలవిసర్జన, మూత్ర విసర్జన నివారణపై ప్రత్యేక సూచికలు, అలాగే పాఠశాలల్లో ప్రవర్తనా మార్పు కార్యక్రమాలు వంటి పలు కీలక చర్యలతో స్వచ్ఛ సర్వేక్షణ్ 2026 రూపొందించబడింది.

NSD

GOYAL - BHARAT MOBILITY

ఈ ఏడాది భారత్ ఒక ట్రిలియన్ డాలర్ల ఎగుమతులను సాధించే లక్ష్యాన్ని కలిగి ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ చెప్పారు. న్యూఢిల్లీలో నిన్న జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో 2027 ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తూ ఆయన... ఆర్థిక సంవత్సరపు మొదటి ఆరు నెలల్లోనే భారత్ దాదాపు 480 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులను సాధించిందని, ఇది వార్షిక లక్ష్యంలో 48 శాతానికి సమానమని తెలిపారు. సాధారణంగా ఆర్థిక సంవత్సరపు రెండవ అర్ధభాగంలో ఎగుమతులు మరింత ఊపందుకుంటాయని పేర్కొంటూ, భారత్ మొత్తం ఎగుమతి పనితీరుపై ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ రంగం సహకారాన్ని ప్రస్తావిస్తూ, ఆ రంగం నుండి ఎగుమతులు సుమారు 22 శాతం వృద్ధిని నమోదు చేశాయని మంత్రి తెలిపారు. భారత్ సాంకేతిక అభివృద్ధి, డిజైన్‌కు ప్రపంచ కేంద్రంగా ఎదగాలని మంత్రి చెప్పారు. ఎగుమతులు దీనికి అదనంగా ఉంటూ, భారత్ త్వరలోనే 10 మిలియన్ల ప్రజా రవాణా వాహనాల దేశీయ అమ్మకాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

NSD

EMPLOYMENT TRENDS

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో భారత్ ఉపాధి సూచీకలో మెరుగుదల నమోదైంది. ఎక్కువ మంది శ్రామిక శక్తిలో చేరడంతో పాటు నిరుద్యోగ రేటు

కూడా తగ్గిందని గణాంక కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ త్రైమాసికంలో శ్రామిక జనాభా నిష్పత్తి గత త్రైమాసికంతో పోలిస్తే 52.7 శాతానికి పెరిగింది. మహిళల్లో ఈ మెరుగుదల ప్రత్యేకంగా కనిపించింది, మహిళా శ్రామిక జనాభా నిష్పత్తి గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. అలాగే గ్రామీణ ప్రాంతాలలో కూడా ఉపాధి సూచీలు మెరుగయ్యాయి. పని చేస్తున్న లేదా ఉపాధి కోరుకుంటున్న వారి నిష్పత్తిని సూచించే మొత్తం శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు 55.5 శాతానికి పెరిగినట్లు ఆ శాఖ వెల్లడించింది. కాగా, 15 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు గలవారిలో నిరుద్యోగ రేటు గత త్రైమాసికంలో ఉన్న 5.4 శాతం నుండి 5.1 శాతానికి తగ్గింది. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగం గణనీయంగా తగ్గగా, పట్టణ ప్రాంతాలలో మాత్రం స్వల్పంగా పెరిగింది.

NSD

JOSHI- CLEAN ENERGY

2014 మార్చి నుండి దేశంలో సౌర విద్యుత్ సామర్థ్యం దాదాపు 62 రెట్లు పెరిగిందని, అలాగే పవన విద్యుత్ సామర్థ్యం దాదాపు మూడు రెట్లు పెరిగిందని నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. దేశ పునరుత్పాదక ఇంధన సామర్థ్యం దాదాపు నాలుగు రెట్లు పెరిగిందని, మొత్తం శిలాజ రహిత సామర్థ్యం 3.85 రెట్లు విస్తరించబడిందని ఆయన తెలిపారు. ఈ విజయాలు సుస్థిర భవిష్యత్తు పట్ల భారతదేశం నిబద్ధతను ప్రతిబింబిస్తాయని మంత్రి అన్నారు.

NSD

MORN. INDIA FRANCE

సాంకేతికత, సైబర్ భద్రత, పారిశ్రామిక భాగస్వామ్యాలలో సహకారాన్ని మరింత మెరుగుపరచుకోవడంపై భారత్, ఫ్రాన్స్ దేశాలు చర్చలు జరిపాయి. పారిస్‌లో నిన్న జరిగిన భారత్-ఫ్రాన్స్ ఆర్థిక భద్రత - సాంకేతికత ప్రారంభ సమావేశానికి విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రి, ఫ్రెంచ్ యూరప్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సెక్రటరీ జనరల్ మార్టిన్

బ్రియెన్స్ సంయుక్తంగా అధ్యక్షత వహించారు. ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన కీలక రంగాలతో పాటు, భారత్-ఇయు సంబంధాలపై వారు చర్చించారు. ఇరు వర్గాలు పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ పర్యటన భారత్, ఫ్రాన్స్ మధ్య నిరంతరం జరుగుతున్న ఉన్నత స్థాయి మార్పులను, తమ ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేయడానికి ఇరుపక్షాల ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

NSD

REV PREZ- IPS

సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన అట్టడుగు వర్గాల ప్రజల భయాలను తొలగించడానికి, వారి సమస్యలను పరిష్కరించడానికి ఐపీఎస్ అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. నిన్న రాష్ట్రపతి భవన్‌లో 2025 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ పోలీస్ సర్వీస్ ప్రొబేషనరీ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆమె... సాధారణ ప్రజలకు పోలీస్ అధికారులు, కానిస్టేబుళ్లే ప్రభుత్వ పాలనకు నిజమైన ప్రతీకలని, పోలీస్ వ్యవస్థ సక్రమంగా పనిచేసినప్పుడే ప్రజలకు మంచి పాలన అందుతుందనే భావన కలుగుతుందని తెలిపారు. పెద్దఎత్తున సీనియర్ అధికారులను నేరుగా సంప్రదించే అవకాశం లేని బలహీన వర్గాల ప్రజల సమస్యలను విని, వారిలో భయాన్ని పోగొట్టాలని సూచించారు. ఒక పోలీసు అధికారి తమ సమస్యలను ఎంతో శ్రద్ధగా, సున్నితత్వంతో విన్నప్పుడు ప్రజలు ఎంతో ధైర్యాన్ని, మానసిక భరోసాని పొందుతారని రాష్ట్రపతి అన్నారు.

బైట్ ... రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

NSD

ECI-MCC

ఎన్నికల కోడ్ నిబంధనలు కేవలం సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకే కాకుండా, రిటైరైన అధికారులు, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాల ఆధ్వర్యంలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఇతర వ్యక్తులకూ వర్తిస్తాయని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, ముఖ్య ఎన్నికల అధికారులకు ఈ మేరకు లేఖ రాసింది. వీరంతా రాజకీయ తటస్థత పాటించాలని, ఎన్నికల ప్రచారాలు లేదా కన్వాసింగ్‌లో పాల్గొనకూడదని పేర్కొంది. ఎన్నికలు జరుగుతున్న నియోజకవర్గాల్లోని అధికారులను ఎలాంటి అధికారిక సమావేశాలకు పిలవరాదని, వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించరాదని స్పష్టం చేసింది. ప్రభుత్వాలచే పూర్తిగా లేదా పాక్షికంగా నిధులు పొందే సంస్థలు, కార్పొరేషన్లు, కమిషన్‌లు, వాటి ఉద్యోగులందరికీ ఈ ఎన్నికల కోడ్ నిబంధనలు వర్తిస్తాయని ఎన్నికల సంఘం వెల్లడించింది.

NSD

EVE IMD WEATHER

తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, అండమాన్ నికోబార్ దీవులలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న రెండు రోజుల్లో కేరళ, మాహే, లక్షద్వీప్‌లలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది. అసోం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉంటాయని పేర్కొంది.

NSD

TRIPTI:ABHISHEK MP-I
11.11.2026

PREZ-SURVEKSHAN AWARDS

President Droupadi Murmu will confer Swachh Survekshan Awards 2025-26 at a ceremony in New Delhi today. These awards honour India's

cleanest cities, celebrating their outstanding contributions to Swachh Bharat Mission-Urban. Housing and Urban Affairs Minister Manohar Lal, and Minister of State of the Ministry Tokhan Sahu will be present on the occasion. More from our correspondent:

(V/C- SHIVANG/ANUPAM)

The Swachh Survekshan 2025-26 awards serve as a celebration of the collective achievements of cities and States and a renewed commitment to sustain on-ground achievements. The Ministry of Housing and Urban Affairs informed that the 10th edition of the Swachh Survekshan on the theme of 'Swachhata Ki Nayi Pehel- Badhayein Haath, Karein Safai Saath' has been successfully completed. It said that Swachh Survekshan has grown from 73 Urban Local Bodies in 2016 to more than four thousand cities in its latest edition. Swachh Survekshan 2025-26 introduced several key enhancements, including greater emphasis on citizen feedback, expanded coverage of Urban River Fronts, and focused indicators on prevention of open defection and open urination and behaviour change initiatives in schools. As part of the 10th edition of Swachh Survekshan, Urban Local Bodies were evaluated across 43 indicators spanning 10 key assessment areas. This includes segregation, collection and transportation of waste, solid waste management, access to sanitation, overall welfare of sanitation workers and citizen feedback and grievance redressal. SHIVANG MISRA, AKASHVANI NEWS , DELHI

<><>CB/SHIVANG/ 0439

TRIPTI:ABHISHEK MP-I 11.11.2026
GOYAL - BHARAT MOBILITY

Union Minister for Commerce and Industry Piyush Goyal has expressed confidence that India is on track to achieve its export target of one trillion dollars this year. Addressing the curtain-raiser event for the Bharat Mobility Global Expo 2027 in New Delhi yesterday, Mr Goyal said, India had already achieved exports worth approximately 480 billion dollars in the first six months of the financial year, accounting for 48 per cent of the annual target. He said exports generally gain momentum in the second

half of the year and expressed confidence in India's overall export performance.

Highlighting the contribution of the engineering sector, the Minister said exports from the sector had registered a growth of around 22 per cent. He said, the October export figures would be released by the Commerce Secretary on the 15th of this month and expressed optimism about the numbers. The Minister also emphasised that India should emerge as a global hub for technology development and design, with talent-driven solutions being developed within the country. He further said India should soon aim to achieve domestic sales of 10 million passenger vehicles, with exports being additional to domestic sales.

S/B - PIYUSH GOYAL

Talking about the Bharat Mobility Global Expo 2027, the Commerce Minister said, bringing the entire mobility value chain together at one location made the event particularly attractive to international visitors, who could engage with different segments of the industry in a single visit. He emphasized that these platforms, which bring together entire value chains, enabled India to showcase its capabilities to the world.

BYTE - PIYUSH GOYAL

Mr Goyal further said that the scale of the Indian market offered an ideal opportunity for global manufacturers to establish production facilities in India. The Minister also said that the mobility sector would be among the biggest beneficiaries of India's position as the fastest-growing large economy.

BYTE - PIYUSH GOYAL

Bharat Mobility Global Expo 2027 will be held in February next year in New Delhi. The Expo will feature conferences, leadership sessions, policy discussions, product launches, and other similar interactions, bringing together experts and decision-makers from India and across the world.

<><>CB/SAMARTH/ANUPAM/0516

TRIPTI MP-I 11.11.2026

MORN. INDIA FRANCE

India and France have discussed enhancing cooperation in supply chain resilience, critical technologies, cyber security and industrial partnerships. The discussions were held during the inaugural meeting of the India-France Economic Security and Critical Technologies Dialogue co-chaired by Foreign Secretary Vikram Misri and Secretary General Martin Briens of the French Ministry of

Europe and Foreign Affairs in Paris yesterday. The External Affairs Ministry said, both sides noted that the dialogue complemented the Innovation Roadmap 2030, India-France Year of Innovation, the existing Economic and Financial Dialogue and the objective of doubling bilateral trade in the next five years. They agreed to work on the priorities identified during the dialogue.

Foreign Secretary Vikram Misri concluded his two day visit to France yesterday. He undertook a comprehensive review of the India-France Special Global Strategic Partnership and the implementation of the Horizon 2047 Roadmap with Secretary General Briens, as a part of his visit. Their discussions covered key areas of bilateral cooperation, as well as India-EU relations. The two sides also exchanged views on regional and global issues of mutual interest and cooperation in multilateral fora.

The visit reflects the continued regular high-level exchanges between India and France and the shared commitment of both sides to further deepen their Special Global Strategic Partnership.<><><><>

<>CB/Suparna/ 0522

SJA NP-I 10.11.2026
JOSHI- CLEAN ENERGY

Minister for New and Renewable Energy Pralhad Joshi has said that since March 2014, the country's solar power capacity has increased nearly 62 times, while wind power capacity has almost tripled. In a social media post, Mr Joshi said that India has achieved significant milestones in its clean energy journey under the leadership of Prime Minister Narendra Modi. He added that the country's renewable energy capacity has nearly quadrupled, while the total non-fossil fuel capacity has expanded 3.85 times. The Minister said that these achievements reflect India's commitment to a sustainable future and reaffirm the country's growing leadership in the global clean energy transition.

SHIVANG/ 2239 HRS

BISHAL EP-I 10.11.2026
EVE IMD WEATHER

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Tamil Nadu, Puducherry, Karaikal, and Andaman and Nicobar Islands tomorrow.

The Met Department has also predicted thunderstorms accompanied by lightning and gusty winds over Kerala, Mahe and Lakshadweep during the next two days. Similar conditions are expected over Assam, Meghalaya,

Nagaland, Manipur, Mizoram, and Tripura tomorrow.

Meanwhile, the weather agency has forecast mist and shallow fog at most places of Delhi during the morning hours tomorrow. The air quality in Delhi-NCR is in the ' Very Poor' category. According to the Central Pollution Control Board, Delhi's Air Quality Index was recorded at 303 as of 7 PM today.

SAMARTH/1923 HRS

TRIPTI **MP I**

11.11.2026

EMPLOYMENT TRENDS

India recorded an improvement in employment indicators during the July-September quarter of the current financial year, with more people joining the workforce and the unemployment rate witnessing a decline. According to the latest Periodic Labour Force Survey released by the Ministry of Statistics and Programme Implementation, the Worker Population Ratio rose to 52.7 per cent during the quarter, compared to the previous quarter. The improvement was particularly noticeable among women, with the female Worker Population Ratio registering a significant increase. Employment indicators also showed an improvement in rural areas.

The report further revealed that the overall Labour Force Participation Rate, which indicates the proportion of people working or seeking employment, increased to 55.5 per cent. Meanwhile, the unemployment rate among people aged 15 years and above declined to 5.1 per cent from 5.4 per cent in the previous quarter. Rural areas recorded a notable decline in unemployment, while urban areas witnessed a slight increase.

The survey also highlighted differences in employment patterns between rural and urban areas. Agriculture continued to be the main source of employment in rural areas, with its share in the rural workforce increasing during the July-September quarter. Meanwhile, the proportion of rural workers employed in the secondary sector, which includes manufacturing, mining and construction, registered a decline compared to the previous quarter. In urban areas, employment continued to be largely concentrated in the services sector.

<><>CB/ ANI/ 0545

ECI-MCC

The Election Commission has said that restrictions and prohibitions applicable to serving government employees under the Model Code of Conduct (MCC) will also apply to retired government officials and other individuals engaged in various capacities by State and Union Territory governments. The Commission has written a letter to the Chief Secretaries and Chief Electoral Officers of Goa, Manipur, Punjab, Uttar Pradesh and Uttarakhand in this regard where Assembly elections wil be held next year. The Commission said such individuals must maintain political neutrality and refrain from participating in election campaigns or canvassing. The Commission also said that such individuals shall not summon any election related officer of the constituency or district where elections have been announced, for any official discussions or meetings or hold video conferences with any such officer. The Poll Body added that the provisions of the MCC apply to all organizations, corporations and commissions funded wholly or partially by the Government and their employees. It said, the relevant Conduct Rules, in the States, prohibit the Government servants from taking part in political activities and elections.

REV PREZ- IPS

President Droupadi Murmu has urged IPS officers to prioritise alleviating the fears of socially or economically weaker individuals who generally lack access to senior officials, and addressing their grievances. Addressing, Probationers of the 2025 batch of Indian Police Service today at Rashtrapati Bhava the President said for the citizens, police officers and constables are symbols of governance. She said, people perceive the governance to be good when the police system functions well. The President said that the People feel immensely supported when a police officer listens to their grievances with sensitivity and attentiveness. The President stated that some of the employees in the system may be more proficient in the use of technology than the senior officers. She advised the officer trainees to not hesitate to learn even from the most junior members of their team. She urged them to encourage public participation and teamwork in their working style. She said that by prioritising the welfare of their team members, they will enhance their capabilities and enthusiasm.